# ఇండియన్ ఎకానమీ

### హరిత జాతీయ రహదారుల విధానం – 2015

జాతీయ రహదారికయ్యే నిర్మాణ వ్యయంలో ఒక శాతాన్ని ఆ రహదారిని హరితమయం చేయడానికి ఉపయోగించాలి.

★ రహదారిని నిర్మించిన కంపెనీకి కాకుండా మరో కంపెనీకి రహదారి సుందరీకరణ పనిని అప్పగించాలి.

★ రహదారుల్లో మొక్కలు నాటడం, నిర్వహణ లాంటి పనులను బిడ్డింగ్ ద్వారా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఇవ్వాలి.

అమర్త్యసేన్‌కు 1998 లో ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటించారు.

✪ అమర్త్యసేన్ ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన తొలి భారతీయుడు.

✪ అమర్త్యసేన్ కృషి చేసిన అంశం సంక్షేమ అర్థశాస్త్రం.

### ఫార్చ్యూన్ ఇండియా - 500 జాబితా

**ఫార్చ్యూన్ ఇండియా -500 జాబితా ప్రకారం... వార్షిక రాబడి దృష్ట్యా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (IOC) దేశంలోనే పెద్ద కంపెనీగా అవతరించింది.**

**★ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈ జాబితాలో రెండో స్థానాన్ని పొందింది.**

**★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అయిదో స్థానంలో నిలిచింది.**

### ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్

**ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (Asian Infrastructure Investment Bank - AIIB) ను 57 దేశాల సహకారంతో బీజింగ్‌లో ఏర్పాటు చేశారు.**

**★ AIIB లో చైనా 30% వాటా మూలధనం కలిగి ఉంది.**

**★ AIIB ని 100 బిలియన్ డాలర్ల మూలధనంతో ఏర్పాటు చేశారు.**

**1.** కిందివాటిలో సరైనవి ఏవి?

1) పవన విద్యుత్ ఉత్పత్తిలో ప్రపంచంలో చైనా, యూఎస్, జర్మనీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నాయి.

2) పవన విద్యుత్ ఉత్పత్తిలో భారత్ అయిదో స్థానంలో ఉంది.

3) స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో భారత పవన విద్యుత్ వాటా 8.5 శాతం కాగా విద్యుత్ ఉత్పత్తిలో 1.6 శాతంగా ఉంది.

4) భారతదేశంలో పవన విద్యుత్ ఉత్పత్తిలో గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నాయి.

ఎ) 1, 2 మాత్రమే　బి) 2, 3, 4 మాత్రమే　సి) 1, 2, 3 మాత్రమే　డి) పైవన్నీ

**2.** బొగ్గు, విద్యుత్ రంగాల్లో పెట్టుబడుల పునరుద్ధరణకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని (PPP) సూచించిన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?

ఎ) ఉదయ్ కొటక్　బి) జి.ఎం. రావు　సి) సంజయ్ రెడ్డి　డి) దీపక్ పరేఖ్

**3.** IREDA ను విస్తరించండి.

ఎ) Indian Recycle Engineering Development Agency

బి) Indian Recycle & Energy Development Authority

సి) Indian Renewable Energy Development Agency

డి) Indian Renewable Engineering Development Agency

**4.** 'కోలోంగ్చు' జలవిద్యుత్ ప్రాజెక్ట్‌కు నిర్మాణ సహకారం అందించడానికి భారత్ ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది? (దీని సామర్థ్యం 600 MW)

ఎ) నేపాల్　బి) భూటాన్　సి) బంగ్లాదేశ్　డి) మయన్మార్

**5.** 'సేతు భారతం' కార్యక్రమానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) దేశంలోని జాతీయ రహదారుల వెంబడి ఉన్న రైల్వేలెవల్ క్రాసింగ్‌ల వద్ద 'రైల్వే ఓవర్ బ్రిడ్జ్' (ROB) లను నిర్మించాలన్నది ఈ కార్యక్రమ లక్ష్యం.

2) ఈ కార్యక్రమం కింద మొత్తం రూ. 20,800 కోట్లతో నూతనంగా 208 ROB లను నిర్మించనున్నారు.

3) ఇప్పటికే ఉన్న సుమారు 1500 పాత బ్రిడ్జ్‌ల ఆధునికీకరణ పనులను రూ. 30,000 కోట్లతో చేపట్టనున్నారు.

4) ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి 'భారత సేతు నిర్వహణ వ్యవస్థ' (IBMS) ను ఏర్పాటు చేయనున్నారు.

ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3 మాత్రమే

సి) 1, 3, 4 మాత్రమే డి) పైవన్నీ

**6.** భారత రైల్వే 'విజన్ 2020' ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) GDP లో ప్రస్తుతం ఒక శాతంగా ఉన్న రైల్వే వాటాను మూడు శాతానికి పెంచాలి.

బి) రైల్వే రాబడుల్లో రాబోయే పది సంవత్సరాల్లో 15 శాతం వార్షిక వృద్ధిని సాధించాలి.

సి) 25000 కి.మీ. కొత్త విద్యుత్ మార్గాలను నిర్మించాలి.

డి) 2000 కి.మీ. హైస్పీడ్ రైలు మార్గాలను నిర్మించాలి.

**7.** 'ఇండియన్ అకాడమీ ఫర్ హైవే ఇంజినీరింగ్' ఎక్కడ ఉంది?

ఎ) నోయిడా (ఉత్తర్ ప్రదేశ్) బి) పుణె (మహారాష్ట్ర)

సి) సిమ్లా (హిమాచల్ ప్రదేశ్) డి) రాంచీ (ఝార్ఖండ్)

**8.** భారతదేశ తొలి హైస్పీడ్ రూరల్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను ఎక్కడ ప్రారంభించారు?

ఎ) భోపాల్ బి) గోవా సి) ఉజ్జయిని డి) ఇడుక్కి

**9.** భారత రైల్వేల పునర్నిర్మాణానికి సంబంధించి సూచనలు ఇవ్వడానికి ఏర్పాటైన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?

ఎ) దీపక్ పరేఖ్ బి) వివేక్ దేవ్‌రాయ్ సి) జి.కె. వాసన్ డి) జె.జె. ఇరాని

**10.** కింది కమిటీలను, అవి పరిశీలించిన అంశాలతో జతపరచండి.

1) అజిత్‌కుమార్ కమిటీ A) దీర్ఘకాలిక ఆహార విధానం

2) దవే కమిటీ B) వాణిజ్య బ్యాంకుల పునర్వ్యవస్థీకరణ

3) ఎస్.ఎన్. వర్మ కమిటీ C) అవ్యవస్థీకృత రంగంలో ఉన్న వారి పింఛన్ పథకం

4) అభిజిత్‌సేన్ కమిటీ D) ఆర్మీ పే స్కేల్స్

ఎ) 1-A, 2-C, 3-D, 4-B బి) 1-D, 2-C, 3-B, 4-A

సి) 1-B, 2-C, 3-D, 4-A డి) 1-C, 2-D, 3-B, 4-A

**11.** కింది కమిటీలు - వాటి పరిశీలనాంశాల్లో సరిగా జతపరిచినవి ఏవి?

1) నరసింహన్ కమిటీ - బ్యాంకింగ్ సంస్కరణలు

2) ఆర్.వి. గుప్తా కమిటీ - వ్యవసాయ పరపతి

3) ఎన్.ఎన్. వోహ్రా కమిటీ - రాజకీయ నాయకులకు నేరస్థులతో సంబంధాలు

4) మహాజన్ కమిటీ - ఆర్ఆర్‌బీల్లో నాబార్డ్ పాత్ర

ఎ) 1, 2, 3 మాత్రమే బి) 2, 3, 4 మాత్రమే

సి) 1, 2, 4 మాత్రమే డి) 1, 3, 4 మాత్రమే

**12.** కేల్కర్ కమిటీ కిందివాటిలో ఏ అంశంపై సూచనలు ఇచ్చింది?

ఎ) కంపెనీల చట్టం సంస్కరణలు

బి) పన్ను విధానంలో సంస్కరణలు

సి) మోటారు వాహన పన్ను పెంపు

డి) దేశీయ తేయాకు పరిశ్రమ అభివృద్ధి

**13.** కింది నోబెల్ బహుమతి గ్రహీతలను వారు కృషి చేసిన రంగాలతో జతపరచండి.

1) ఆంగస్ డీటన్ (2015) — A) సామర్థ్య మార్కెట్ పరికల్పన

2) జీన్ టిరోల్ (2014) — B) వినియోగం, పేదరికం, సంక్షేమ విశ్లేషణ

3) ఎంజినే ఎఫ్. ఫన్మా, లార్స్ పీటర్ హాన్సన్, రాబర్ట్ జె హిల్లర్ (2013) — C) స్థిర కేటాయింపు, మార్కెట్ నమూనా ఆచరణ సిద్ధాంతం

4) లాడ్ షప్లె, ఆల్విన్ ఇ. రోత్ (2012) — D) మార్కెట్ శక్తి, క్రమబద్ధీకరణ విశ్లేషణ

ఎ) 1-A, 2-B, 3-C, 4-D బి) 1-B, 2-D, 3-A, 4-C

సి) 1-B, 2-A, 3-C, 4-D డి) 1-A, 2-B, 3-D, 4-C

**14.** కింది నోబెల్ బహుమతి గ్రహీతలు, వారు కృషి చేసిన అంశానికి సంబంధించి సరికానిది ఏది?

ఎ) పాల్ క్రూగ్‌మన్ - న్యూ ట్రేడ్ అనాలసిస్ థియరీ

బి) ఎలినార్ ఓస్ట్రోమ్, ఆలివర్ విలియమ్సన్ - ఎకనామిక్ గవర్నెన్స్

సి) ఎడ్మండ్ ఫెల్ప్స్ - మెకానిజం డిజైన్ థియరీ

డి) థామస్ సి. షిల్లింగ్, రాబర్ట్ జె. ఆమన్ - గేమ్ థియరీ అనాలసిస్

**15.** ఉజ్వల్ డిస్కమ్ ఎస్యూరెన్స్ యోజన (UDAY) ఉద్దేశాలు ఏమిటి?

1) డిస్కమ్‌ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం. 2) విద్యుత్ వ్యయం తగ్గించడం

3) డిస్కమ్‌ల వడ్డీ వ్యయాలను తగ్గించడం. 4) డిస్కమ్‌ల ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడం.

ఎ) 1, 2, 3 మాత్రమే బి) 2, 3, 4 మాత్రమే సి) 1, 3, 4 మాత్రమే డి) పైవన్నీ

**16.** నిరాటంక సరకు, ప్రయాణికుల రవాణా కోసం భారతదేశం ఏయే సార్క్ దేశాలతో ఒప్పందం కుదుర్చుకుంది?

1) పాకిస్థాన్ 2) నేపాల్ 3) భూటాన్ 4) బంగ్లాదేశ్ 5) శ్రీలంక

ఎ) 1, 2, 3 మాత్రమే బి) 2, 3, 4 మాత్రమే సి) 3, 4, 5 మాత్రమే డి) పైవన్నీ

**17.** కిందివాటిలో ఏ ఓడరేవు పేరును 'కామరాజ్ ఓడరేవు'గా మార్చారు?

ఎ) ట్యుటికోరన్ బి) ఎన్నోర్ సి) చెన్నై డి) కడలూరు

**18.** భారతదేశంలో మొదటి ప్రైవేట్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

ఎ) అండాల్ బి) కుచ్‌బిహార్ సి) దుర్గాపూర్ డి) బాగ్‌డోగ్రా

**19.** కింద పేర్కొన్న అంతర్దేశీయ జలమార్గాలను వాటి దూరాలతో జతపరచండి.

1) అలహాబాద్ - హల్దియా — A) 1205 కి.మీ.

2) సాదియా - ధుబ్రి — B) 1028 కి.మీ.

3) కొట్టాపురం - కొల్లాం — C) 891 కి.మీ.

4) కాకినాడ - పుదుచ్చేరి — D) 1620 కి.మీ.

ఎ) 1-D, 2-B, 3-C, 4-A బి) 1-D, 2-C, 3-B, 4-A

సి) 1-D, 2-A, 3-C, 4-B డి) 1-D, 2-C, 3-A, 4-B

**20.** అవస్థాపన రంగం అభివృద్ధి కోసం నిధులను అందించడానికి ఏర్పాటైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఐడీఎఫ్)లో భాగస్వాములైన ఆర్థిక సంస్థలు ఏవి?

1) ఐసీఐసీఐ బ్యాంక్ 2) బ్యాంక్ ఆఫ్ బరోడా

3) సిటీ ఫైనాన్షియల్ 4) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

5) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎ) 1, 2, 3 మాత్రమే బి) 1, 2, 3, 4 మాత్రమే

సి) 2, 3, 4, 5 మాత్రమే డి) పైవన్నీ

**21.** 'భారతీ ఎయిర్‌టెల్' అతిపెద్ద మొబైల్ ఆపరేటర్‌గా ప్రపంచంలో ఎన్నో స్థానంలో ఉంది?

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

**22.** ప్రపంచంలో అతిపెద్ద మొబైల్ ఆపరేటర్‌గా తొలి స్థానంలో నిలిచిన కంపెనీ ఏది?

ఎ) చైనా మొబైల్ బి) వొడాఫోన్ సి) చైనా యునికామ్ డి) అమెరికా మొవిల్

**23.** భారతదేశంలో 'టెలిగ్రామ్ సేవలు' ఎప్పటి నుంచి నిలిచిపోయాయి? (ఈ సేవలు సుమారు 160 ఏళ్ల పాటు కొనసాగాయి.)

ఎ) జులై 2013 బి) జులై 2014 సి) జూన్ 2015 డి) జూన్ 2014

**24.** 2016 ఫిబ్రవరి 29 నాటికి టెలికామ్ సాంద్రతకు సంబంధించిన విషయాలను సరిగా జతపరచండి.

1) ఓవరాల్ టెలీ డెన్సిటీ A) 50.76

2) అర్బన్ టెలీ డెన్సిటీ B) 82.89

3) రూరల్ టెలీ డెన్సిటీ C) 153.93

ఎ) 1-B, 2-C, 3-A బి) 1-B, 2-A, 3-C

సి) 1-C, 2-B, 3-A డి) 1-A, 2-B, 3-C

**25.** ఐక్య రాజ్య సమితి సాధారణ సభ 68 వ సమావేశంలో 2016 ను ఏ సంవత్సరంగా ప్రకటించారు?

ఎ) అంతర్జాతీయ నూనెగింజల సంవత్సరం బి) అంతర్జాతీయ పప్పుధాన్యాల సంవత్సరం

సి) అంతర్జాతీయ గోధుమ సంవత్సరం డి) అంతర్జాతీయ పత్తి సంవత్సరం

**26.** ఇండియా స్కిల్స్ రిపోర్ట్ - 2016 ప్రకారం పనిచేసే మహిళల శాతంలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం?

ఎ) తమిళనాడు బి) దిల్లీ సి) మహారాష్ట్ర డి) పశ్చిమ్ బంగ

**జవాబులు**

**1–సి; 2–డి; 3–సి; 4–బి; 5–డి; 6–బి; 7–ఎ; 8–డి; 9–బి; 10–బి; 11–ఎ; 12–బి; 13–బి; 14–సి; 15–డి; 16–బి; 17–బి; 18–ఎ; 19–డి; 20–బి; 21–సి; 22–ఎ ; 23–ఎ; 24–ఎ; 25–బి; 26–ఎ.**

**- డాక్టర్ ఆడెపు వెంకటరమణ**